# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 02 జులై 2024 , పేజీలు 08


# వైద్యమో రామచంద్రా

-గిరి పుత్రులకు అందని వైద్యం
- రెండు ఆరోగ్య కేంద్రాలకు ఒకే డాక్టర్
- పరికరాలున్న సిబ్బంది కొరత




2 లో

## ప్రజావాణి దరఖాస్తుల
# పరిష్కారం ప్రత్యేక చర్యలు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి,01 జూన్, సూర్య మేజర్ న్యూస్ :

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. దండేపల్లి మండలం నెల్కివెంకటాపూర్ గ్రామానికి చెందిన చెరుకు శ్రీనివాస్ తన తండ్రి పేరిట గల ఉమ్మడి ఆస్థిని తనకు తెలియకుండా ఇతర కుటుంబ సభ్యుల పేరిట అక్రమంగా పట్టా చేశారని, ఇట్టి పట్టా మార్పును రద్దు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల భూమక్క తాను నర్సింగాపూర్ గ్రామ శివారులో భూమి కలిగి పాత పట్టా పాసు పుస్తకం పొంది ఉన్నానని, నూతన పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తరువాయి..2లో

# అదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన
## రాష్ట్ర పంచాయతి రాజ్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క

**- రామలింగం పల్లి గ్రామం నుండి శ్యామ్ నాయక్ తాండ వరకు 375.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన తారురోడ్డు - కోటి రూపాయలతో బ్రిడ్జి ప్రారంభోత్సవం నిర్మించనున్న ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం,స్మృతివనం నిర్మాణానికి భూమి పూజ - మావల అర్బన్ పార్క్‌లో వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన మంత్రి - వాచ్ టవర్ పరిశీలన - డిస్ట్రిక్ట్ డిజస్టార్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభోత్సవం - వికలాంగులకు సహకార ఉపకరణాలు పంపిణీ - జిల్లా అధికారులతో సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు పై సమీక్ష సమావేశం**

ఆదిలాబాదు,జులై01,సూర్య మేజర్ న్యూస్

అదిలాబాద్ జిల్లాలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతి రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (దనసరి అనసూయ) జిల్లా పాలనాధికారి రాజర్షి షా,జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, అదిలాబాద్,ఖానాపూర్ శాసన సభ్యులు పాయల్ శంకర్,వెడ్మ బొజ్జు,తదితరులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముందుగా అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని రామలింగంపల్లి గ్రామం నుండి శ్యామ్ నాయక్ తాండ వరకు రూ .3 కోట్ల 75 లక్షల వ్యయంతో చేపట్టిన తారు రోడ్డు, వాగు పై నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ఏజెన్సీ పరిధిలోని గిరిజన గ్రామాల ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,ప్రతి గూడానికి రహదారి సౌకర్యం కల్పించి వారి సమస్యలు తీరుస్తామని మంత్రి అన్నారు.అనంతరం ఇంద్రవెల్లి అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి కోటి రూపాయల వ్యయంతో స్మృతి వనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇంద్రవెల్లి అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.జిల్లాలో పచ్చదనానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.మావల అర్బన్ పార్క్ లో ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వన మహోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. 3లో





## ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యల
# సత్వర పరిష్కారానికి కృషి
### - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



వివరాలు3లో

# వైద్యమో రామచంద్రా

-గిరి పుత్రులకు అందని వైద్యం
- రెండు ఆరోగ్య కేంద్రాలకు ఒకే డాక్టర్
- పరికరాలున్న సిబ్బంది కొరత



**తిర్యాణి,జులై01,సూర్య మేజర్ న్యూస్ :**

మారుమూల మండలమైన తిర్యాణి మండలంలోని గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని, ఉద్దేశంతో ప్రభుత్వం ప్రస్తుత






ప్రభుత్వ ఆస్పత్రిలో (పి హెచ్ సి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సి) నీ కూడా నిర్వహిస్తుంది,కానీ క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరతతో ఇక్కడున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదు.

## నిరుపయోగంగా ఎక్స్రే, స్కానింగ్ యంత్రాలు

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు స్కానింగ్ ఎక్స్రే సేవలందించడం కోసం ప్రభుత్వం కొన్ని లక్షలు వెచ్చించి దాదాపు మూడు సంవత్సరాల క్రితం ప్రభుత్వం కొనుగోలు చేసి తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయగా వాటి నిర్వహణ కోసం సిబ్బందిని ఇవ్వకపోవడంతో లక్షలు విలువైన యంత్రాలు దుమ్ము పట్టి పోతున్నాయి. ఇక్కడున్న స్కానింగ్ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకువస్తే తిర్యాణి మండలంలో ఉన్న గర్భిణీలు సుమారు 60 కిలోమీటర్ల ప్రయాణించే వ్యద తప్పుతుందనీ, రోడ్లు సరిగా లేక కిలోమీటర్ల దూరాం ప్రయాణించలేకపోతున్నామని గర్భిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## రెండు ఆరోగ్య కేంద్రాలకు ఒక్కడే వైద్యుడు

పి హెచ్ సి మరియు సిహెచ్ సికి కలిపి, ఒకే వైద్యుడు వైద్య సేవలను అందిస్తున్నాడు, ఈ రెండు ఆరోగ్య కేంద్రాలకు కలిపి షిఫ్ట్ ల వైజ్గా ఆరుగురు వైద్యులు వైద్య సేవలు అందించాల్సిన చోట, ఒక డాక్టర్ తో నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు వైద్యులు ఉండగా, ఒక వైద్యుడిని డిప్టేషన్ పై వేరే ప్రాంతానికి పంపగా, ఒక వైద్యుడు లాంగ్ లీవ్ లో ఉన్నాడు. దీంతో ఇక్కడ రోగులు, అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 24 గంటలు ఒకే వైద్యుడితో కాలం వెళ్లదీస్తున్నారు. అసలే వర్షాకాలం మారుమూల ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యులు సిబ్బంది కొరతతో గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన, పరిస్థితి ఏర్పడుతుందని. మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని పీహెచ్ సీ సిహెచ్ సి ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల తో పాటు సిబ్బంది కొరత ఉన్నట్లు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు డాక్టర్ కృష్ణ తెలిపారు. ఎక్స్రే స్కానింగ్ యంత్రాల సిబ్బంది కొరతతో వాటిని వినియోగంలోకి తీసుకు రాలేదని పేర్కొన్నారు, తన కూడా ఇబ్బందిగా ఉందని ప్రభుత్వ అధికారులు దీనిపై దృష్టి సారించి త్వరగా వైద్యులను సిబ్బందిని నియమించేటట్లు చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రజావాణి దరఖాస్తుల

# పరిష్కారం ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...



మంచిర్యాల పట్టణం శ్రీశ్రీనగర్‌కు చెందిన జాడి రాజమల్లు తనకు నస్పూర్ శివారులో సి-ఫైనల్ పట్టాతో భూమి ఉందని, తరువాత ఇట్టి భూమికి మరొక వ్యక్తికి పట్టా ఇవ్వగా ఈ విషయమై తెలంగాణ హైకోర్టులో తనకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, ఈ మేరకు తనకు భూమిపై మోకా ఇప్పించడంతో పాటు అడ్డుకుంటున్న వ్యక్తులపై విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామానికి



చెందిన జాడి సారయ్య తనకు గ్రామ శివారులో ఉన్న భూమిని గతంలో నిషేధిత జాబితాలో తొలగించి డిజిటల్ సంతకం చేయబడిందని, కొద్ది రోజులకే ఇట్టి భూమిని తిరిగి నిషేదిత జాబితాలో చేర్చడం జరిగిందని, ఇట్టి జాబితా నుండి తొలగించి తనను ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ నేతకాని కులస్తుల అభివృద్ధి కొరకు ప్రత్యేక నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన మానుగు శేఖర్ తనకు గ్రామ శివారులో ఉమ్మడి ఆస్థి భూమి ఉందని, ఇట్టి భూమిని తనకు తెలియకుండా ధరణిలో మార్పులు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం తపాలపూర్ గ్రామానికి చెందిన దొసండ్ల లచ్చన్న తనకు గల వ్యవసాయ భూమిలో సాగు అవసరం కొరకు వ్యవసాయ బావి త్రవ్వకొనుటకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 67 దరఖాస్తులు వచ్చాయని, అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ దొంగ అరెస్ట్

**శ్రీరాంపూర్, జులై 1, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ జగదంబ కాలనీ కి చెందిన మురికి భాగ్యలక్ష్మీ ఆదివారం సాయంత్రం కూరగాయలు కొని ఇంటికి తిరిగి వస్తుండగా జగదాంబ కాలనీలో రోడ్‌లో ఆమె మెడ లో నుండి సుమారు 49.5 గ్రాముల పుస్తెల తాడుని తెంపుకొని పోగా, దీని మీద కేసు నమోదు చేసిన గంట వ్యవధిలోనే పోలీసులు దొంగని పట్టుకున్నారు. మంచిర్యాల రూరల్ సి.ఐ ఆకుల అశోక్ ఆధ్వర్యంలో 3 టీంలని ఏర్పాటు చేసి సిసి కెమెరాల ఆధారంగా విచారణ చేయగా కేవలం గంట వ్యవధిలోనే వారు వాడిన బైక్‌ని, నిందితులు ఇద్దరు ఆర్ కే 8 కాలనీకి రాజేందర్,దుర్గం.స్వామిగా గుర్తించడం జరిగింది.నిందితులు పథకం ప్రకారం భాగ్యలక్ష్మీని బైక్ మీద వెంబడించి ఆమె కాలనీలోకి వచ్చే ముందే రాజేందర్ వెనకాల వెళ్లి ఆమెని చంపుతానని బెదిరించి ఆమె మెడలో నుండి పుస్తెల తాడుని తెంపుకొని ఆమెని కింద పడవేసి, ముందే బైక్ మీద స్వామి సిద్ధంగా ఉండగా ఇద్దరు కలసి బైక్ మీద పారిపోయనారు. నిందితులు ఇద్దరిని స్వామి వాళ్ళ ఇంటి దగ్గర అరెస్ట్ చేయడం జరిగింది. వారి దగ్గర నుండి 49.5 గ్రాముల బంగారు పుస్తెల తాడు మరియు టీఎస్ 19జె 4084 టీవీఎస్ రైడర్ బైక్‌ని స్వాధీనం చేసుకొని నిందితులని అరెస్ట్ చేయడం జరిగింది.గంట వ్యవధిలోనే కేసుని డిటెక్ట్ చేసి సొమ్మని రికవరీ చేసి నిందితులని అరెస్ట్ చేసిన సి.ఐ అశోక్, ఎస్.ఐ రవికుమార్,ఏ ఎస్.ఐ ఇజాజ్,సతీష్, నరేందర్, సిసిఎస్ సిబ్బంది సత్తయ్య, సతీష్‌లని మంచిర్యాల ఏసిపి ప్రకాష్ అభినందిచారు.కేవలం సిసి కెమెరాల ఆధారంగానే కేసుని డిటెక్ట్ చేయడం జరిగిందని కావున నేరాల నివారణలో కెమెరాల ప్రాధాన్యతని వివరించారు.ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు.



### ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యల

# సత్వర పరిష్కారానికి కృషి

### - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1 జూలై సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కారమయ్యేవిధంగా కృషి చేయడం జరుగుతుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత



కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు (రెవెన్యూ), ఆసిఫాబాద్, రాజస్వమండలాధికారి లోకేశ్వరరావుతో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల దరఖాస్తులను పెండింగ్లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణం హాడ్కో కాలనీకి చెందిన అవిడపు రామయ్య తన పేరిట జన్కపూర్ గ్రామశివారులో తన పేరిట పట్టాగల భూమిలో అనుభవ దారుడి కాలంలో వేరేవ్యక్తి పేరు వస్తున్నందున విచారణ జరిపి చర్యలు తీసుకోనుట గురించి దరఖాస్తు అందజేశారు. చింతల మానెపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన ఎల్ములె నాందేవ్ తన కుమారుడికి వికలాంగ పింఛను మంజూరి చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం కొమ్ముగూడ గ్రామానికి చెందిన ఇగురపు వాణి తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. వాంకిడి మండలంలోని సల్పల గూడా గ్రామానికి చెందిన కుమరం జుగాదిరావు కనర్గాం గ్రామ శివారులో తన తండ్రిపేరిట గల భూమికి పట్టా మంజూరు చేసి తనకు పాసు బుక్కు మంజూరి గురించి దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలంలోని బూర్గూడ గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామం గుండా నాలుగువరుసల రహదారి నిర్మాణంలో అమర్చిన రైలింగ్ వల్ల వ్యవసాయ చేనులకు వెళ్లడానికి ఇబ్బందులు ఉన్నందున దారి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండలం పారిగాం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామానికి చెందిన గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకుడు అవకతవకలకు పాల్పడుతున్నందున విచారణ జరిపి చర్యలు తీసుకొనుట గూర్చి దరఖాస్తు సమర్పించారు. కౌటాల మండలం బోదంపల్లి గ్రామానికి చెందిన పులబోయిన పోషయ్య తను కన్నెపల్లి శివారులో ఫారెస్టు భూమిలో స్వచ్ఛందంగా మొక్కలు నాటి పెద్దవిగా చేసినందున ఆర్థిక సహాయం అందించుట గురించి దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం జన్కాపూర్కు చెందిన చుక్క రజిత తను ఇంటర్మీడియట్ చదివి ఉన్నందున జన్కాపూర్లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహంలో పొరుగు సేవల ద్వారా ఉపాధి కల్పించుట గురించి దరఖాస్తు సమర్పించారు. దహెగాం మండలం కమ్మార్పల్లి గ్రామానికి చెందిన కంకణాల భాగ్యలక్ష్మి తన పట్టాభూములకు హద్దురాళ్ళు కొరకు కొలతలు చేయుటకు చలాన్ కట్టిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోనందున కొలతలు జరిపించేవిధంగా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించారు. జైనూర్ మండలం దుబ్బగూడ గ్రామానికి చెందిన పెందుర్ జంగు తన పాలివాళ్ల నుండి రావాల్సిన వాటా భూమిని ఇప్పించుట గురించి దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం చిర్రగుంట గ్రామానికి చెందిన దుర్గం ప్రవీణ్ కుమార్ మెడికల్ కళాశాలలో ఖాళీగా వున్న ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం కల్పించుట గురించి దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా అధికారల సమన్వయంతో కృషి చేయాలి

### - రాష్ట్ర పంచాయతి రాజ్,మహిళా,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క





**ఆదిలాబాదు టౌన్,జులై01,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా అధికారుల సమీక్షా లో మాట్లాడుతూ అధికారులు సమన్వయం,అంకితభావంతో పని చేయాలని,సంక్షేమ అభివృద్ధి ఫలాలు గ్రామ ప్రజలకు అందేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పంచాయతి రాజ్,మహిళా,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు.ముఖ్యంగా. మిషన్ భగీరథ, రహదారులు, వైద్యం, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఇరిగేషన్, అంగన్ వాడి కేంద్రాలు వీటిపై సమీక్షించారు.ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని,అక్కడ వైద్యాధికారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారం,గ్రుడ్లు, తదితర వాటి పై ప్రత్యేక దృష్టి సారించాలని,నాణ్యమైన పౌష్టిక్షాహారాన్ని అందించాలని ఆన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో అధికారులకు సహకరించే బాధ్యత ప్రజాప్రతినిధులదని,మంచి నిర్ణయాలతో అభివృద్ధి చేసే బారాజకీయాలకు అతీతంగా అందరం కలిసి అంకిత భావంతో జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సరిగా లేకపోవడం వల్ల గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తుతుందని,మిషన్ భగీరథ ఇంటింటికి నీరు అందించే దిశగా పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళిక బద్ధంగా పని చేయాలని, అధికారులు ప్రజలతో మమేకమై ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి అందేలా చూడాలని తెలిపారు.రహదారులు,అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ ప్రకారంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని,పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మాణం పనులు,వంతెనలు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి జిల్లా అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతీ గ్రామానికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## అదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతి రాజ్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క

**మొదటి పేజీ తరువాయి...**

వనం బాగుంటే జనం బాగుంటారని, ఆరోగ్యం, ఆనందం ఉంటుందని, అందుకే మొక్కలను నాటాలని ఆన్నారు.అదిలాబాద్ పట్టణం నకు అర్బన్ పార్క్ 1500 ఎకరాలలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.మావల పార్కు నందు జిల్లా విపత్తు నిర్వహణ బృందం డిడిఆర్ఎఫ్ (డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) ను రాష్ట్ర పంచాయతీరాజ్,రూరల్ డెవలప్మెంట్ మంత్రి సీతక్క ప్రారంభించారు.ఈ డిడి ఆర్ఎఫ్ నందు ఒక రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ సారథ్యంలో 20 మంది సిబ్బంది హైదరాబాదు నందు ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్,డిజాస్టర్ మేనేజ్మెంట్ ద్వారా వారం రోజులపాటు శిక్షణ తీసుకొని జిల్లాలో ఎలాంటి ఆపత్కాల సమయంలో విపత్తులు జరిగినప్పుడు అత్యవసరంగా స్పందించేందుకు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ప్రత్యేక చొరవతో ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లాలో వరదలు సంభవించినప్పుడు, ఇల్లు కూలిపోయినప్పుడు, ఎలాంటి తుఫానులు, సుడిగాలులు సంభవించి రోడ్లు స్థంభించిపోయినప్పుడు చెట్లు



పడిపోయినప్పుడు ఈ బృందం వెంటనే స్పందించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా డిడిఆర్ఎఫ్ బృందానికి సంబంధించినటువంటి రెస్క్యూబోట్, మోటర్ మిషన్స్, మెడికల్ స్ట్రక్చర్స్, లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్స్, వుడ్ కట్టర్ మిషన్స్ వాటిని ప్రారంభించడం జరిగింది. జిల్లాలో ఎలాంటి ఆపత్కాల సమయంలోనైనా ప్రజలను త్వరగా కాపాడే విధంగా, ప్రాణ నష్టం వాటిల్లకుండా జిల్లాలో సొంతంగా డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయడం సంతోషకరమని మంత్రి పేర్కొన్నారు.జిల్లాలో డిడిఆర్ఎఫ్ నిర్వహిస్తున్న 20 మంది పోలీసు సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేశారు. ప్రమాదాల నుండి ప్రజలను కాపాడటమే మీ లక్ష్యంగా విధులను నిర్వర్తించాలని అదేవిధంగా మీ ప్రాణాలను కాపాడుకుంటూ ప్రజల ప్రాణాలను కాపాడాలని సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తూ, చాకచక్యంగా ఆలోచిస్తూ, బృందంలో ఒకరితో ఒకరు కలిసికట్టుగా విధులను నిర్వర్తిస్తూ విపత్తులలో శిక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ముధోల్లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**ముధోల్, జులై01 ,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని సామాజిక ఆసుపత్రిలో సోమవారం డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులను సిబ్బంది శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో వైద్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో వైద్యులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షించడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించడంలో వైద్యులు విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా.వెంకట సాయి సువర్ధన్,డా.రాహుల్,డా.మల్లికార్జున్,టీబీ సూపర్వైజర్ లాలయ్య,ఆరోగ్య మిత్ర గోపి,హెడ్ నర్స్,మనోహర,పద్మ,స్టాఫ్ నర్సెస్ పార్వతి,గంగామణి,ఏఎన్ఎం భీంబాయి తదితరులు, పాల్గొన్నారు.





## రామలింగంపల్లి-శ్యామ్ నాయక్ తాండ రహదారిపై వంతెనను ప్రారంభించిన మంత్రి సీతక్క

### - పాల్గొన్న కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణక్క



**జైనూర్ జులై01 సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని రాష్ట్ర పంచాయితి రాజ్,మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు.అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని



రామలింగంపల్లి గ్రామం నుండి శ్యామ్ నాయక్ తాండ వరకు 3 కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన తారు రోడ్డు,వాగుపై నిర్మించిన వంతెనను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఏజెన్సీ పరిధిలోని ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి గూడానికి రహదారి సౌకర్యం కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అంతకుముందు మంత్రి సీతక్కకు జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా,రైతు రుణమాఫీ కాకా వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రహిస్తున్న రైతులు

**బోథ్, జులై 01,సూర్య మేజర్ న్యూస్**

రైతులు తమ పంటపొలములో వేసే పంట విత్తనాల పెట్టుబడి కోసం రైతు భరోసా,పంట రుణమాఫీ కాకా పోవడం తో వడ్డీ వ్యాపారస్తుల నుండి అధిక వడ్డీకి అప్పులు తెచ్చుకొని విత్తనాలు కొనుక్కొని తమ పంటపొలములో విత్తనాలు వేసుకోవడం జరిగిందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలనీ రైతు స్వరాజ్య వేదిక బొర్రన్న జిల్లా అధ్యక్షులు ప్రభుత్వాన్ని కోరడమైనది.బ్యాంకులలో తమ పంట రుణాన్ని వెంటనే విడుదల చేసి రైతులకి ఆర్థిక భరోసా కల్పించే విధంగా కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.మరొక పక్క తీసుకున్న అప్పులు విపరీతంగా పెరిగి అప్పులు తీర్చలేక మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న దాకలలు ఉన్నాయని. ఆయన బాధని వ్యక్తం చేయడం జరిగిన సందర్భాలు కోకొల్లలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలనీ ఆయన ఆవేదనను వెలిబుచ్చడం జరిగింది. ఇందులో పాల్గొన్న రైతులు మారుతీ, అంబాజీపే,భూమన్న,సుంగన్న,నారాయణ తదితరులు పాల్గొన్నారు.



### పోరాట యోధుల

# త్యాగనికి గుర్తుగా స్మృతీవనం

### - కోటి రూపాయలతో స్మృతి వనం ఏర్పాటుకై భూమి పూజ చేసిన పంచాయతి రాజ్, శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క,ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి,జులై01 ,సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి పోరాట యోధుల త్యాగాని గుర్తుగా స్మృతివనని అద్భుతంగా తీర్చిదిద్దుతామని పంచాయతి రాజ్ , శిశుసంక్షేమ శాఖ మంత్రి వర్యుల సీతక్క అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి స్తూపం వద్ద స్మృతి వనం ఏర్పాటుకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐటిడిపిఓ కుష్బూ గుప్తా కలిసి మంత్రి



సీతక్క భూమి పూజ చేశారు.అంతక ముందు అమరవీరుల స్తూపం వద్ద ఆదివాసి అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదివాసి అమరవీరులను ఆనాటి ప్రభుత్వాల అణిచి వేసినప్పటికీ నేటి ప్రభుత్వాలు అధికారికంగా గుర్తుంచుకోవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఆనాటి ప్రభుత్వా తప్పును తెలుసుకొని క్షమాపణ అడిగి అమరవీరులకు నివాళిర్పించిన



ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని కొనియాడారు. అమరవీరుల స్తూపాన్ని అద్భుతంగా తీర్చిదిద్దెందుకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. స్మృతి వనం ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలకు ఉట్టిపడేలా స్మృతి వనం ఉండాలని సూచించారు. అమర వీరుల స్తూపంతో పాటు జోడేఘాట్, జంగు బాయి, సమ్మక్క సారక్క ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. రాంజీ గోండ్,కొమరం భీమ్ , బిర్స ముండ,లాంటి పోరాట యోధుల త్యాగ ఫలితంగానే నేటి ప్రభుత్వాలు ఆదివాసి జాతీయ పండుగను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు సర్పెడీలు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహంను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, జులై 01,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటంలో భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధా రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారీ చాకలి ఐలమ్మ అని అన్నారు.ఉద్యమ నాయకుడు కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రత్యేక చొరవతో తెలంగాణ పాఠశాల విద్యలో చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యంశంగా చేర్చారు.అంతేకాకుండా చాకలి ఐలమ్మ ను ‘ తెలంగాణ తల్లి ‘ గా గుర్తించి 2021 సెప్టెంబర్ 26 నుండి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధుల,నాయకులు, కార్యకర్తలు అభిమానులు రజాక సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటలి



**ముధోల్, జులై01 ,సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన బాధ్యత అందరిదని అధికారులు అన్నారు. సోమవారం వన మహోత్సవం ప్రారంభ కార్యక్రమంలో భాగంగా తానుర్ మండలంలోని కోలూరు గ్రామపంచాయతీ తెలంగాణ క్రీడా ప్రాంగణం, రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం వద్ద స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ ఇంటి ముందు, పంట పొలాల్లో మొక్కలు నాటి భావితరాల కోసం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీఓ, ఎపిఓ, స్థానిక ఎంపీటీసీ, మాజీ సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత,పవర్ లూమ్ రంగాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి

### - అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం

**బెల్లంపల్లి, జూలై 1, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం నేడు చేనేత, పవర్ లూమ్ రంగాలను విస్మరిస్తూ వస్తోందని అఖిలభారత పద్మశాలి సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, అప్కో మాజీ చైర్మన్ గడ్డం జగన్నాథం అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పద్మశాలిపు రస్కారాలు,వికలాంగులకు ఫెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి జగన్నాథం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత పవర్ లోన్ కార్మికులకు సంక్షేమం కొరకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లిలో పద్మశాలి సేవా సమాజ్ ట్రస్టు, సంఘం మహిళలు, పద్మశాలి సంఘం ల సహకారంతో పేద విద్యార్థులను,నిరుపేద పద్మశాలీలను ఆదుకునేందుకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన నిరుపేద ఆరుగురు వికలాంగులకు, 19 మంది ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సేవాసమాజ్ ట్రస్ట్ ఫౌండర్లు సిరివేరు నర్సింగం,ప్రభాకర్,కోశాధికారి చిదిరాల భావన ఋషి, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటస్వామిలు మాట్లాడారు.వైకుంఠ రథం ఏర్పాటు కు విచ్చేస్తున్నట్లు తెలిపారు, పట్టణంలో పద్మశాలి కులస్తుల కొరకు రెండు బాడీ ఫీజర్లు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాల్లో వినియోగిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 19 విద్యార్థులకు ప్రోత్సాహకాలు, పట్టణానికి చెందిన ఆరుగురు వికలాంగులకు ఫెన్షన్ లను పంపిణీ చేశారు. అనంతరం శ్రమ శక్తి అవార్డు గ్రహీత గజెల్లి చంద్ర శేఖర్,ప్రముఖ సేవకుడు పరికి పంద్ల రాము,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్,మార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్ గుండె టి సతీష్ , వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న పద్మశాలీలను శాలువా పూలమాలతో వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ట్రస్ట్ నాయకులు చిదిరాల ఉమా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## లంబడి తాండ గ్రామపంచాయతీ
# సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్‌ను కలిసిన సామాజిక కార్యకర్త రంగ ప్రశాంత్**

**బెల్లంపల్లి, జూలై 1, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి మండలంలోని లంబడితాండ నూతన, ఏకగ్రీవ గ్రామ పంచాయతీ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది. ఈ సందర్భంగా మేము సైతం ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్ మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని లంబడితాండ గ్రామం ఏర్పాడి దాదాపు 100 సంవత్సరాలు గడిచిన, 5 సంవత్సరాల కిందట గ్రామ పంచాయతీ అయినప్పుటికి గ్రామ సమస్యలు పరిష్కారం కాలేదని కనీసం ఇప్పుటి వరకు అంగన్ బాడి లేక అద్దె భవనంలో కొనసాగిస్తున్నారని తెనుగూడెం, లంబడితాండ గ్రామలకు శాశ్వత భవనాన్ని నిర్మించాలని కోరటంతో పాటు, గ్రామలలో సరిపడు సిసి రోడ్డు లేక వర్షకాలం ఇబ్బందులకు గురి అవున్నారు. దమచేసి లంబడితాండ, తెనుగూడెం గ్రామలకు సీసీ రోడ్డులను కేటాయించాలని,గ్రామ పంచాయతికి క్రీడ ప్రాంగణం మరియు ఓపన్ జిమ్ ఏర్పాటుకు సహకరించాలని కోరడం జరిగింది. ప్రభుత్వ అదికారులు గ్రామాన్ని ఎప్పుటికప్పుడు సందర్శించి గ్రామలలోని మౌలిక సదుపాయాలు కల్పించుటకై చర్యలు తీసకోవాలని కోరటం జరిగింది.

## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు సన్మానం

**చెన్నూర్ , జూలై 01,సూర్య మేజర్ న్యూస్**



డాక్టర్స్ డే పురస్కరించుకొని చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న నలుగురు వైద్యులకు అవోప చెన్నూర్ శాఖ ద్వారా సన్మాన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో అవొప అధ్యక్షులు పుల్లూరి సత్తయ్య మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో వైద్య వృత్తి అత్యంత ఉన్నతమైనదని,ప్రాణం పోసేవాడు దేవుడైతే,ప్రాణాలను నిలబెట్టేవారు వైద్యులని అందుకే వైద్యులను దేవుళ్ల తో సమానంగా పూజిస్తారన్నారు.ఎంతో అంకితభావంతో పనిచేసే వైద్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నర్సయ్య. గన్ను శ్రీ రాములు, పాండురంగం, నూక శంకర్,మంచాల రాజా బాపు,పడమటింటి శ్రీనివాస్, మంచాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50%రాయితీ ఇవ్వాలని వినతి

**నిర్మల్ జులై 1, సూర్య మేజర్ న్యూస్**

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని టి యు డబ్ల్యూ జె నిర్మల్ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం డిఇఓ రవీందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలన్నారు.స్పందించిన డీఈవో వెంటనే ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేంకగారి భూమయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కైలాస్,జిల్లా కార్యవర్గ సభ్యుడు పున్నం చందు, శివరామకృష్ణ, సాయిరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలని కె.వి పి ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1జూలై సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలోని మొత్తం 10 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయి అందులో ఏడూ ప్రీ మెట్రిక్ మూడు పోస్టుమట్రిక్ వసతి గృహాలు ఉన్నాయి అందులో ఆసిఫాబాద్ బాలికల వసతి గృహంలో పోస్ట్మెట్రిక్ హాస్టల్ కొనసాగుతోంది బాలుర వసతి గృహంలో పోస్ట్మెట్రిక్ హాస్టల్ కొనసాగుతోంది ప్రధానంగా బాలుర వసతి గృహంలో పాత భవనం ఉన్నందున ఇరుకు గదులలో విద్యార్థులు ఉండవలసి వస్తుంది దీని వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు ఆ వసతి గృహానికి నూతన కళాశాల వసతి గృహం భవనం మంజూరు చేయాలని అదేవిధంగా గత కరోనా సమయంలో వసతి గృహాలకు సోలార్ హీటర్ యంత్రాలను అమరచాలని సంబంధిత యంత్రాలు వసతి గృహాలకు వచ్చి ఉన్నప్పటికీ నేటి వరకు అమర్చలేదు దీన్ని వలన ఆ యంత్రాలు తుప్పు పట్టి విద్యార్థులకు ఉపయోగ పడకుండా అవుతుంది వెంటనే సోలార్ హీటర్లను వసతి గృహాలకు అమర్చాలని అదేవిధంగా వాంకిడి లో మూతబడిన సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఇంటిగ్రేటెట్ వసతి గృహాలు మంజూరు చెయ్యాలని విద్యా సంవత్సరం 20 రోజులు గడిచినప్పటికీ నేటి వరకు విద్యార్థులకు నోటు పుస్తకాలు కార్పెట్లు ప్లేట్లు గ్లాసులు అందలేదు వెంటనే విద్యార్థులకు అందజేయాలని కోరారు , స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారిని పిలిచి వెంటనే విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేయాలని, సోలార్ హిటర్లు వెంటనే హాస్టల్ కు అమార్చాలని ఆదేశించారు. వినతి పత్రం అందించిన వారిలో కేవిపియస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్,జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు మాస్కే నాగేష్ , దొంగ్రి మహేశ్వర్, జిల్లా నాయకులు మదాస్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై స్పందించినపుడే గుర్తింపులి

**కెరెమెరి,జులై01,సూర్య మేజర్ న్యూస్**

సర్పంచుల పదవీ కాలం పూర్తి నాటి నుండి 6నెలల పాటు ప్రత్యేకాధికారుల పాల న కొనసాగుతుందని ప్రజల సమస్యలు ప్రష్కరించినపుడే అధికారులకు, ప్రజా ప్రతినిధులకు గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ, మోతీరాం, జడ్పిటిసీ ద్రుపత బాయి, వైస్ ఎంపీపీ అబుల్ కలాం అన్నారు.సర్వ సభ్య సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశాల నందు ప్రజా సమస్యలను లేవనెత్తె ఎంపిటిసిల పదవీ కాలం సైతం 4తో ముగియనుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకు అధికారులు వారధిగా పని చేయాలన్నారు.ఈ ఐదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి పనులను పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే మరి కొన్ని పనులు చేపట్టాల్సి ఉందన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి సర్పంచుల సహకారంతో తాగు నీరు అందించామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనాలు నిర్మించినట్లు తెలిపారు.పలు జీపీ లకు కొత్త జీపీ కార్యాలయాలు నిర్మించమన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయుటకు యంత్ర సామగ్రి మంజూరు కాగా, దానిని పాత జీపీ కార్యాలయం ప్రదేశంలో ఏర్పాటు చేయాలన్నారు.ఐదేళ్ల పాటు మండల పరిషత్తులో ఎలాంటి భేషజాలు లేకుండా పదవీ కాలాన్ని పూర్తి చేశామన్నారు. అధికారులు మండల సమస్యల పట్ల నిబద్ధతతో, చట్టానికి లోబడి పని చేయాలని అందుకు తమ సహాయ సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం అధికారులు, ఎంపిటిసి సభ్యులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ఎంపీపీ, జడ్పిటిసీ, వైస్ ఎంపీపీ, ఇతర ఎంపీటీసీ సభ్యులకు శాలువతో సన్మానించి, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, మోడీ హెచ్ ఎం స్వర్ణలత, ఎపిఓ మల్లయ్య, పీఆర్ ఏఈ,స్టీఫెన్,ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ విశ్వేశ్వర్,ఎంపిటిసి సభ్యులు కోట్నాక సకారం,భీంబాయి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం జిల్లాలో ఇతర శాఖల సమన్వయంతో ప్రత్యేకటీంల ఏర్పాటు

**- అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 01 జూలై ,సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ జిల్లాలోని పోలీస్ అధికారి కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ -10 సమన్వయ సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖలతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ &





అడ్మిన్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆసిఫాబాద్ కాగజనగర్ సబ్ డివిజన్ లలో పోలీస్, చైల్డ్ ప్రొటక్షన్ అధికారులతో కలిసి రెండు టీములను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈటీములు జులై నెల మొత్తం తనికీలు నిర్వహించి, బాలకార్మికులను గుర్తించి, వారిని పనిలోనుండి విముక్తి కల్పించి,పాఠశాలలో చేర్పించడం జరుగుతుంది. బాలకార్మికులను పనిలో పెట్టుకున్నటువంటి యజమానులనుల పైనా కేసులు నమోదు చేసి, తగు చట్టపరమైన చర్యలు తీస్కోవడం జరుగుతుందని, పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పని చేసి, బాలకర్మిక వ్యవస్థను నిర్మూలించడానికి తమవంతు కృషి చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు జిల్లా సంక్షేమ అధికారి డా.భాస్కర్ ,సిడబ్ల్యూసి మెంబెర్స్ సమీరుల్లాఖాన్,దశరత్,ఇంచార్జి డిఈఓ. ఉదయబాబు,డిసిపిఓ.మహేష్ డిసిఆర్‌బి.ఇన్స్పెక్టర్ రమేష్ ఆసిఫాబాద్, కాగజనగర్ టీం సభ్యులందరు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ షాక్‌తో వృద్ధుడు మృతి

**బెల్లంపల్లి, జూలై 01, సూర్య మేజర్ న్యూస్:**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వృద్ధుడు మృతి చెందిన ఘటన బెల్లంపల్లి మండలంలోని బూదా ఖుర్దు గ్రామంలో జరిగింది.



గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు మేడం పోచమల్లు(73) విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని తాళ్ల గురజాల ఎస్.ఐ జి.నరేష్ పరిశీలించారు. గ్రామానికి చెందిన పోషమల్లు ఇంట్లో ఒక్క డే ఉంటున్నాడు. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో ఇంటి ఆరు బయట కరెంట్ పని చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. మృతుడి కొడుకు టీ ఎస్ పీ 13 వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ మేడ రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సూర్య

మంగళవారం 02 జులై 2024

### ప్రజల సమస్యలను

# త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జులై 1, సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్




సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆమె స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న జిల్లా ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన చేపట్టి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి, రెవెన్యూ, వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇతర భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటాలని,శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మండలాలవారీగా ప్రత్యేక అధికారులు ప్రభుత్వ హాస్టల్లు, త్రాగునీరు, సానిటేషన్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, కిషోర్ కుమార్, డీ.ఆర్ఓ భుజంగ్ రావు, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరెట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**- ప్రభుత్వ విద్యాసంస్థలలో విధ్యారంగ సమస్యల పరిష్కరించాలి**

**- అఖిల భారత విద్యార్థి సమాఖ్య నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాష్**

**నిర్మల్,జులై 01, సూర్య మేజర్ న్యూస్**

ప్రైవేట్ కార్పొరెట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని , ప్రభుత్వ విద్యాసంస్థలలో విధ్యారంగ సమస్యల పరిష్కరం గురించి వినతి ప్రైవేట్ కార్పొరేట్ విధ్యా సంస్థల్లో విద్యార్థుల దగ్గరనుండి విద్యాసంస్థల యజమాన్య పుస్తకాల పేరుతో యూనిఫామ్ల పేరుతో పిజుల రూపంలో విధ్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి అధిక ఫీజులు వసూలు చేస్తు విధ్యార్థులు తల్లిండులను పిడిస్తున్నారు. అలాగే ప్రభూత్వ పాఠశాలలో సమస్యలను పరిక్షించాలి. ప్రైవేటు కార్పోరెట్ విధ్యాసంస్థలో అధికపిజు నియంత్రణ చట్టం తీసుకోరావాలి జిల్లా కలెక్టర్కి ఎ ఐ ఎస్ ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కన్వినర్ కైలాష్ నాయకులు ప్రవీస్, అంబాధాష్, వినేశ్. తదితరులు పాల్గొన్నారు.



# నడి రోడ్డులో ఆవుల మంద

## ... ప్రమాదంలో ప్రజల ప్రాణాలు

**ఖానాపూర్ టౌన్ జూలై 1 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పశువులు రోడ్లపై యాదిచ్ఛగా తిరుగుతున్నాయి. రోడ్డుకు అడ్డంగా పడుకుంటున్నాయి. రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనదారులకు ఆవుల మంద ఒక ప్రమాదం



లా తయారయింది. ఎప్పుడు ఎక్కడినుండి పశువులు వస్తాయో అని చూసుకుంటూ జాగ్రత్తగా వాహనం నడిపినప్పటికీ, అప్పుడప్పుడు పశువులతో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నవి. కొన్నిసార్లు రెండు ఎద్దుల కొట్లాట వాహనదారులకు యమగండం గా మారుతుంది. అవి కొట్లాడుతూ ఒకేసారి వాహనాల మీదికి అకస్మాత్తుగా దూసుకు రావడంతో, ఏమి చేయాలో అర్థం కాక వాహనదారులు గాయాల పాలవుతున్నారు. కొన్నిసార్లు చనిపోయే ప్రమాదం కూడా ఉంది.ఆదివారము బుధవారము జరిగే వార సంతలో పశువులు తిరుగుతూ కూరగాయలు అమ్మే వారికి, కూరగాయలు కొనేవారికి ఇబ్బందులు కలగజేస్తున్నవి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఆవుల యజమానులతో చర్చలు జరపాలని, చర్చలు విఫలమైతే ఆవులను వేలం వేయాలని ప్రజల నుండి డిమాండ్ వెలువెత్తుతుంది. ఆవులను వేలం వేస్తే మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుందని, తక్కువ ధరలో ఆవులు రావడం వలన ఆవులను పెంచుకునే ఉద్దేశం కలిగిన వారికి లాభం చేకూరుతుందని విశ్లేషకులు అంటున్నారు. లేదా మున్సిపాలిటీ వారు రెండు ఎకరాల స్థలంలో పశువుల కొరకు ప్రత్యేక బంజర దొడ్డి ఏర్పాటు చేయాలని ప్రజలంటున్నారు. పశువు బంజర దొడ్డిలో పడితే రోజుకు అయ్యే తిండి ఖర్చును యజమాని నుండి వసూలు చేయాలని, యజమాని తిండి ఖర్చు చెల్లించకుంటే ఆవును మున్సిపాలిటీ వారు వేలం లో అమ్మివేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు యమగండంలా మారిన పశువులను ఎప్పుడు నియంత్రిస్తారో చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.

# గుర్తింపు లేని ప్రైవేటు పాఠశాలను రద్దు చేయాలి టీజీవీపీ డిమాండ్

**నిర్మల్ జులై 1, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలో అవినీతి రాజ్యమేలుతుంది నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారు అలాగే యూనిఫార్మ్ బుక్స్ బోట్లు టైలు పాఠశాలలోనే దుకాణాలు తెరిచి బహిరంగంగానే అమ్ముతున్నారు వేలాది రూపాయలు తల్లిదండ్రుల నుండి పిండి వసూలు చేస్తున్నారు ఈ తతంగమంతా తెలిసినప్పటికీ కూడా ఉన్నత విద్యాధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేటు పాఠశాలలకు తోక పేర్లు అనగా మెమోరియల్ .టెక్నో .కాన్సెప్ట్ ఈ టెక్నో .పబ్లిక్ .మోడల్. గ్లోబల్. యూనివర్సల్. లాంటి పేర్లు నిషేధం ఉన్నప్పటికీ బహిరంగంగానే అనేక పాఠశాలలో నడుస్తున్నాయి అలాగే మెజారిటీ పాఠశాలలో ప్రభుత్వాన్నిబంధనలు మేరకు నడవడం లేదు ఫీజులు మాత్రం వేలాదిగా వసూలు చేస్తున్నారు వెంటనే ఉన్నత విద్యాధికారులు స్పందించి అన్ని ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేయాలని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని టీజీవిపి తరఫున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కో కన్వీనర్ మిథున్ సాయి పోశెట్టి తరుణ్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.



### యాంత్రిక శక్తిని వినియోగించుకుని

# లక్ష్య సాధనకు పాటుపడాలి

## - ఏరియాలో నూతనంగా కేకే 1 సీఎస్పి ఏర్పాటు - కార్మిక గృహాలకు మంచి నీటి సరఫరాలో లోటు లేకుండా చర్యలు

## - మందమర్రి ఏరియా జిఎం ఏ మనోహర్

**మందమర్రి టౌన్, జులై 1, సూర్య మేజర్ న్యూస్.**

యాంత్రిక శక్తిని సంపూర్ణంగా సద్వినియోగపరచుకుంటూ బొగ్గు వెలికితీత, బొగ్గు సరఫరాలో ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకుని లక్ష్య సాధనకు పాటుపడలని మందమర్రి ఏరియా జిఎం ఏ మనోహర్ అన్నారు. జూన్ నెలలో మందమర్రి ఏరియాలోని భూగర్భ, ఉపరితల గనులలో సాధించిన ఉత్పత్తి ఉత్పాదకత, సంక్షేమంపై సోమవారం ఏరియా జిఎం కార్యాలయంలో అధికారులతో కలిసి జిఎం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఏరియాలో



జూన్ మాసంలో 94 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించామని, బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటిస్తూ, నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించుకుని 2024-25 వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని జిఎం అన్నారు. జూన్ మాసంలో ఏరియాలోని కేకే 5 గని 96%, కాసీపేట గని 56%, కాసిపేట-2 గని 40%, శాంతిఖని గని 57%, కేకే ఓసిపి 92%, ఆర్కే ఓసిపి 125% ఉత్పత్తిని సాధించినట్లు ఆయన వివరించారు. జూన్ నెలలో భూగర్భ గనుల ద్వారా 62శాతం ఉత్పత్తి సాధించగా, ఓసిపి ల ద్వారా 102శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఏరియా ఉత్పత్తి లక్ష్యంలో ఏప్రిల్, మే, జూన్ మాసాలలో 83శాతం లక్ష్యాన్ని సాధించి, కొంత వెనుకంజలో ఉన్నామని అన్నారు. భూగర్భ గనులకు యాజమాన్యం మందమర్రి ఏరియాకు 11 నూతన ఎస్డిఎల్ యంత్రాలు మంజూరు చేయగా, ఇప్పటికే 8 ఎస్డిఎల్ యంత్రాలు ఏరియాకు చేరుకున్నాయని, మరో 3 ఎస్డిఎల్ యంత్రాలు త్వరలోనే ఏరియాకు రావడం జరుగుతుందని, వీటితో భూగర్భ గనులలో 100 శాతం ఉత్పత్తి సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జూన్ మాసంలో వర్షాభావ ప్రభావంతో ఓసిపి గనులలో ఉత్పత్తి శాతంలో వెనుకంజలో ఉన్నామని తెలిపారు. అర్కేపి ఓసిలో బొగ్గు నిలువలు తగ్గిపోతున్నాయని, అయినప్పటికీ నిర్దేశించిన లక్ష్యాన్ని సాధిస్తూ ముందుకు పోతున్నారని, జూన్ మాసంలో ఆర్కేపి ఓసిపి గని 125 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు గాను ఆర్కేపి ఓసిపి గని అధికారులను, పర్యవేక్షణ అధికారులకు, కార్మికులను, యూనియన్ ప్రతినిధులను జిఎం ప్రత్యేకంగా అభినందించారు. మంచి నీటి సరఫరా కోరకు కేకే 1 భూగర్భ బోర్వెల్స్ నుండి సరఫరా చేసే పైప్ లైన్ పనులను పునః ప్రారంభించామని, త్వరలోనే నీటి సరఫరాలో కార్మిక గృహాలకు ఎలాంటి లోటు లేకుండా మంచి నీటి సరఫరా చేస్తామని తెలిపారు. అదేవిధంగా కేకే ఓసి నుండి ఆర్కేపీకి లారీల ద్వారా బొగ్గు సరఫరా చేస్తున్న నేపథ్యంలో జరుగుతున్న దృష్పలితాలను అరికట్టేందుకు నూతనంగా కేకే 1 సీఎస్పి నీ ఏర్పాటు చేస్తున్నామని, దానిని సంవత్సరంలోగా ప్రారంభిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇదేవిధమైన స్ఫూర్తిని కొనసాగించాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జిఎం రాజేశ్వర్ రెడ్డి, డీజీఎం ఐఈడి రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివై జిఎం ఈ&ఎం కేకే ఓసి కే సూర్యనారాయణ రాజు, డివై పిఎం ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలాన్ని వెనక్కి తీసుకోవాలి

**- లేనిపక్షంలో నిరవధిక సమ్మెకు సిద్ధం - సింగరేణి కార్మికులకు ద్రోహం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం**
**- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

**మందమర్రి టౌన్, జులై 1, సూర్య మేజర్ న్యూస్.**

కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావులను వేలం వేయడం దుర్మార్గమైన చర్య అని, సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను నామినేషన్ పద్ధతిలో సింగరేణికే కేటాయించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. సోమవారం మందమర్రి పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీతారామయ్య మాట్లాడుతూ నామినేషన్ పద్ధతిలో బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని, లేని పక్షంలో నిరవధిక సమ్మెకు వెనకాడబోమని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం మొండిగా వేలం వేయడాన్ని నిరసిస్తూ జూన్ 5న కలెక్టరేట్ కార్యాలయం ముట్టడించి నిరసన తెలియజేసి వినతి పత్రాన్ని అందించడం జరుగుతుందని, అలాగే జూన్ 8 నుండి 13 తారీకు వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని జిఎం కార్యాలయాల ఎదుట రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో తమ అనుచరులకు, బంధువులకు బొగ్గు బ్లాకులు దక్కాలని దురుద్దేశంతోనే వేలంపాటలో సింగరేణి పాల్గొనకుండా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా 1945లో నిజాం నవాబ్ దక్కన్ కంపెనీని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గా ప్రభుత్వ రంగ సంస్థగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ సమయంలోనే నిజాం నవాబు గోదావరి నది పరివాహక ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలు ఎక్కడ ఉన్న సింగరేణి సంస్థ మాత్రమే బొగ్గు వెలికి తీసే విధంగా అట్టి ఒప్పందంలో రాసి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2015లో తీసుకు వచ్చిన ఎంఎండిఆర్ చట్టంలో బొగ్గు క్షేత్రాలను వేలంపాట ద్వారా ప్రైవేట్ పరం చేసే కుట్రలు చేసిందని ఆరోపించారు. బిజెపి కుట్రలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు తెలుపుతూ, లోక్ సభ, రాజ్యసభలో ఆ బిల్లును బలపరిచిందని గుర్తు చేశారు. ఐదు టెండర్లు కొనుగోలు చేసినప్పటికీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సింగరేణి వేలంలో పాల్గొన లేక పోవడంతో ఇంత




సమస్య వచ్చిందని అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, రాష్ట్ర ఎంపీ కిషన్ రెడ్డి హయాంలో 60 బొగ్గు బ్లాక్ లకు వేలంపాట ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించగా, అందులో ఒకటి సింగరేణి మందమర్రి ఏరియా పరిధిలోని శ్రావణ్ పెల్లి ఓపెన్ కాస్ట్ కాగా, మిగిలిన 59 బొగ్గు క్షేత్రాలు కోల్ ఇండియా పరిధిలోకి వస్తాయని తెలిపారు. గతంలో బిజెపి ప్రభుత్వం టెండర్లు లేకుండా నామినేషన్ పద్ధతిలో గుజరాత్, ఛత్తీస్ గడ్, ఒరిస్సా లాంటి బీజేపీ ప్రభావిత రాష్ట్రాలకు గనులు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ రాష్ట్రానికి చెందిన ఎంపీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకుని సింగరేణికి టెండర్లు లేకుండానే నామినేషన్ పద్ధతిలో బొగ్గు క్షేత్రాలు కేటాయించాలని కోరారు. సింగరేణి పరిరక్షణకు సింగరేణి పరిధిలో పెండింగ్లో ఉన్న గోలేటి, మాదారం, తాడిచెర్ల 2, వికె 7, ఇల్లందు, రంపేడు తదితర పెండింగ్ ప్రాజెక్టులకు నామినేషన్ పద్ధతిలో అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నామినేషన్ పద్ధతిలో బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని, లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలను, కార్మిక సంఘాలను కలుపుకొని, గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటీయూసీ పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కమిటీ నాయకుడు ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శులు సైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఏ ఆంజనేయులు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శన్, ఇప్పకాయల లింగయ్య, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, నాయకులు సోమిశెట్టి రాజేశం, పి బాణయ్య, టేకుమట్ల తిరుపతి, పిట్ కార్యదర్శులు సిహెచ్పి శర్మ, గాండ్ల సంపత్, కే ఓదెలు, యాదవ్, కె శ్రీనివాస్, మీనుగు లక్ష్మీనారాయణ, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు జెట్టి మల్లయ్య, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం

**రామకృష్ణాపూర్, జులై 01, సూర్య మేజర్ న్యూస్**

టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపిన రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ చెన్నూర్ శాసన సభ్యులు బాల్క సుమన్, బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, టీబీజీకేస్ యూనియన్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి పిలుపు మేరకు మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయంలో టీబీజీకేస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి చేస్తున్న బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ ప్రత్యక్ష పోరాటంలో భాగంగా నల్ల బ్యాడ్జీల ప్రదర్శన, కార్యాలయంలో అధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ యూనియన్ నాయకులు, సివిల్ ఉద్యోగులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పురుగులు ఉన్న బియ్యాన్ని వెంటనే వెన్నకి తీసుకోవాలి విద్యార్థులకు నాణ్యమైన బియ్యం అందించాలి - బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు ఎంబడి.చంద్రశేఖర్

**నిర్మల్ జులై 1, సూర్య మేజర్ న్యూస్**

గురుకులాలల్లో ముక్క పట్టిన బియ్యం ఉన్నచోట ప్రభుత్వం వాటిని వెనక్కి తీసుకొని నాణ్యమైన బియ్యాన్ని విద్యార్థులకు అందిచాలి.చాలా రోజులుగా నిలువ ఉండే బియ్యములో పురుగులు పట్టే ప్రమాదం ఉంది అన్నంలో పురుగులు ఉంటే దానితో విద్యార్థుల ఆరోగ్యం దెబ్బ తింటుంది.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వంకు విజ్ఞప్తి చేసిన బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు ఎంబడి.చంద్రశేఖర్.ప్రభుత్వ గురుకులాలల్లో,వసతి గృహాల్లో ముక్క పట్టిన పురుగులు ఉన్న బియ్యాన్ని వెంటనే వెన్నకి తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన బియ్యం అందించాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వంకు నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు ఎంబడి.చంద్రశేఖర్ విజ్ఞప్తి చేసారుసోమవారం ఆయన మాట్లాడుతూ పురుగులు,ముక్క పట్టిన బియ్యన్ని విద్యార్థులు తింటే వారి ఆరోగ్యం దెబ్బతింటుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు దీనిపై జిల్లా ఉన్నతాధికారులు కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.



## భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి: ఎంపీపీ

**నిర్మల్ జులై 1, సూర్య మేజర్ న్యూస్**

మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు మంచి ఆక్సిజన్ అందించాలని



ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి అన్నారు.నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రకృతిని దైవంగా కొలిచే దేశంలో మనం జన్మించామని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఎంపీడీవో గజనాన్, పాఠశాల ఉపాధ్యాయులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే, పోస్టల్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు చిరు సత్కారం




**రామకృష్ణాపూర్, జులై 01, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే,పోస్టల్ డే లను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులను డివైసిఎంఓ ఉష ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు




తెలిపారు.పోస్టల్ డే సందర్భంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ లోని సిబ్బందిని శాలువాలతో సన్మానించి వారికి పోస్టల్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల రాజేష్ కన్న,కార్యదర్శి పాకల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి ఆడెపు లక్ష్మణ్,జెడ్ సి మంద వేణుగోపాల్, వేముల వెంకటేశం, ఎముల దేవేందర్ రెడ్డి,మార్కెటింగ్ చైర్మన్ పరికిపండ్ల రాజు,గోక శ్రీనివాస్,శరగోపం విశ్వనాథ్ పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్ తీగలను తొలగించాలని వినతిపత్రం



**కుబీర్,జూలై 1,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని న్యూ ఆబాది లో గల సుమారు 40 ఇండ్లపై ఉన్న 11 కెవి విద్యుత్ తీగల వల్ల 2012 వ సంవత్సరంలో సుమారు 7 ఇల్లు దగ్ధం అయ్యాయని, మళ్లీ అటువంటి ప్రమాదం జరగకుండా ప్రమాదకర విద్యుత్ తీగలను తొలగించాలని కుబీర్ మండల ఏఈ అజీమ్ కు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ డాక్టర్ సాప పండరి ఆధ్వర్యంలో న్యూ ఆబాది కాలనీవాసులు వినతిపత్రం అందించారు.

సూర్య



## భూగర్భ జలాలు పెరిగేలా, భావి తరాలకు నీరు ఉండే విధంగా సంరక్షించాలి

**- జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి జులై 1, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర జలశక్తి అభియాన్ డైరెక్టర్, నోడల్ అధికారి అనిత, జలశక్తి



అభియాన్ సాంకేతిక అధికారి సుశాంత్ కుమార్ రాథా లతో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాల పెంపునకు అన్ని రకాల చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 'నారీ శక్తీ సే జల్ శక్తీ ' అనే ఇతివృత్తంతో భూగర్భ జలాలు సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని కడెం, స్వర్ణ, గడ్డెన్న వాగు ప్రాజెక్టులు, సదర్మాట్ బ్యారేజి ల ఆయకట్టు, సాగు విస్తీర్ణం తదితర అంశాలను కేంద్ర అధికారులకు వివరించారు. బోరు బావుల వద్ద నీటి లభ్యతను పెంచుటకై రీఛార్జ్ శాఫ్ట్ అనే అధునాతన పద్ధతిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలలో నీరు వృధా కాకుండా, భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనుల ద్వారా గుంతలు తవ్వి నీటిని ఒడిసిపడుతున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికి శుద్ధమైన త్రాగు నీటిని అందిస్తున్నట్లు వివరించారు.జిల్లా యొక్క స్థితిగతులను, భూగర్భ జలాల కు సంబంధించిన డిఆర్డిఓ, నీటిపారుదల,మిషన్ భగీరథ, భూగర్భ జల శాఖల వారీగా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు.అనంతరం కేంద్ర జలశక్తి అభియాన్ డైరెక్టర్, నోడల్ అధికారి మాట్లాడుతూ, జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెరిగేలా,భావి తరాలకు నీరు ఉండే విధంగా సంరక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్డీవో విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ సందీప్, భూగర్భ జలాల డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస బాబు, పంచాయతీ రాజ్ ఈ ఈ శంకరయ్య, ఇర్రిగేషన్ ఈఈ లక్ష్మి,అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### పోస్టర్ తయారీ పోటీలలో సత్తా చాటిన సిద్ధిలకుంట పాఠశాల విద్యార్థులు

**సోన్,జూలై 01,సూర్య మేజర్ న్యూస్**

సోను మండలం సిద్దిలకుంట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు సంపద,సానియా "సేవ్ ఎన్విరాన్మెంట్"లో భాగంగా నిర్వహించిన పోస్టర్ మేకింగ్ లో జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో బహుమతులను సాధించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



వేలం లేకుండా సింగరేణికే

## బొగ్గు గనులను కేటాయించాలి

**- టిబిజికెఎస్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన**

**మందమర్రి టౌన్, జులై 1, సూర్య మేజర్ న్యూస్.**

వేలం పాట లేకుండా నేరుగా సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ ఆధ్వర్యంలో కేకే 5 గనిపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి



సంయుక్తంగా నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ సోమవారం కేకే 5 గనిపై టిబిజికెఎస్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం గని మేనేజర్ అల్లావుద్దీన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ లు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి బొగ్గు క్షేత్రాల వేలంపాటకు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరి మార్చుకొని, సింగరేణికే బొగ్గు క్షేత్రాలు కేటాయించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి కుటుంబాన్ని పరామర్శించిన ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్

**ఆదిలాబాదు టౌన్,జూలై 01,సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి పిసిసి అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ అనారోగ్యంతో స్వర్గస్తులై వారి కుమారుడు నిజామాబాద్ ఎంపీ అరవింద్ని అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు జిల్లా నాయకులు కనపర్తి చంద్రకాంత్ తాంసి జెడ్పిటిసి రాజు వామన్ పటేల్ ఎంపీటీసీ రాజేష్ ఎక్స్ ఎంపీపీ అరుణ్ కుమార్ సదానందం బోండ్ల వెంకటస్వామి దాసు తదితరులు పరామర్శించినారు.

### గేట్ మీటింగ్ లో పాల్గొన్న ఎఐటీయూసి అధ్యక్షులు

**కాసిపేట,జులై 1, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మొదటి గని గేట్ మీటింగ్ లో ఏఐటియూసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని ప్రసంగించారు.సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణిలో జరుగుతున్న ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, సింగరేణి ప్రైవేట్ అయితే రానున్న రోజులలో ఉద్యోగ భద్రత ఉండదని తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాకులను సింగరేణికి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2015 సంవత్సరంలో చట్టం తెచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం, మద్దతు ఇవ్వడం దురదృష్టకరమన్నారు. ఇప్పుడు కేంద్రంలో బొగ్గు బ్లాక్లను ప్రైవేటు వారికి వేలం వేయడాన్ని ముమ్మరం చేయడం అందులో శ్రావణపల్లి ఉండడం కూడా దురదృష్టకరమన్నారు. ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తోటి చర్చించి తెలంగాణ బొగ్గు బ్లాక్ లను సింగరేణికి ఇవ్వాలన్నారు. ఈ నెల 5 వ తేదీన జిల్లా కలెక్టర్ల ఆఫీసుల ముందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని, వారం రోజుల పాటు జీఎం కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్ష జరుపబడునని, అప్పటికైనా ప్రభుత్వాలు గుర్తించి బొగ్గు బ్లాక్లను సింగరేణి ఇవ్వని పక్షాన ఉద్యమాలు పోరాటాలు భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయిస్తామని చెప్పారు.కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, ఇప్పకాయల లింగయ్య, సలీంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి. దాగం మల్లేష్, తిరుపతి గౌడ్, బియ్యాల వెంకట స్వామి, కాసిపేట్ 2 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు

## నాణ్యమైన విద్యను అందించాలని

**- గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏసిఎంఓ) ఉద్ధవ్**

**ఆసిఫాబాద్, 01జూలై ,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం మూడు రోజులపాటు ఆ శాఖ ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమంగిరిజన సంక్షేమ శాఖ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏసిఎంఓ) ఉద్ధవ్ పాల్గొని మాట్లాడుతూ



గిరిజిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ప్రాజెక్ట్ అధికారి ఉట్నూర్ ఆదేశానుసారం పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు వృత్యాంతర శిక్షణ కల్పించినట్లుతెలిపారు. గణితము ,ఇంగ్లీష్ ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ ,సోషల్ స్టడీస్ సబ్జెక్ట్ ఉపాధ్యా యులకు శిక్షణ కల్పించినట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు ఆంగ్ల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయు తమ తమ పాఠశాలలో అంకితభావంతో పని చేయాలి కోరారు.పదవ తరగతిలో ఈ విద్యా సంవత్సరం 100% ఉత్తీర్ణత లక్ష్యంగా సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశం లో ఏటిడిఓ. క్షేత్రయ్య , స్పోర్ట్స్ ఆఫీసర్ మీనా రెడ్డి కోర్సు డైరెక్టర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, డిఆర్పి వామన్ రావు, రిసోర్స్ పర్సన్స్ అరుణ దేవి, వెంకటరమణ ఇంగ్లీష్ సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నస్పూర్ డిస్పెన్సరీలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

**శ్రీరాంపూర్, జులై 1, సూర్య మేజర్ న్యూస్:**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నస్పూర్ డిస్పెన్సరీలో సోమవారం రోజున డాక్టర్ పి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, డాక్టర్ బిదాస్ చంద్ర రాయ్ ఆరోగ్య రంగానికి చేసిన సేవలకు గుర్తుగా 1991 జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మొదటిసారిగా జరుపుకున్నామని, ఆయన పుట్టినరోజునే జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.సింగరేణి వైద్యులు ఉద్యోగులు ఆరోగ్య పరిరక్షణలో అన్ని రకాలుగా ముందు ఉంటున్నారని, శ్రీరాంపూర్ ఏరియా వైద్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవ గొప్పదని కొనియాడారు. అలాగే నస్పూర్, ఆర్కే 8 డిస్పెన్సరీ లో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. డాక్టర్స్ డే సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా నుండి ఉత్తమ డాక్టర్ గా ఎన్నికైన డాక్టర్ వేదవ్యాసు, అలాగే ఉత్తమ ఉద్యోగుల గ ఎన్నికైన వైద్య సిబ్బందిని జనరల్ మేనేజర్ ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజిఎంపర్ అరవిందరావు, డాక్టర్ ఎన్ వెంకటేష్, డాక్టర్ మురళీధర్, లోక్నాథ్ రెడ్డి, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

